నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023 | MEDAK | పేజీలు PAGES : 12


'50 ఏండ్లు గోస పోసుకుని, రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ ఇవాళ కొత్త రూపంతో మళ్లా వస్తున్నది. మోసపోతే గోస పడతాం. కాంగ్రెస్ హయాంలో మంజీరా నదిని ఎండబెట్టింద్రు.. దుమ్ము లేపింద్రు.. మహబూబ్‌నహర్, ఫత్తేనహర్ కాల్వల్లో చెట్లు మొలిచినయ్. ఇవాళ హెలికాప్టర్‌లో వస్తూ మంజీరా నదిని చూశా.. నాడు ఎట్లుండే.. ఇవాళ ఎట్లయ్యింది.. నేడు మంజీరా నదిలో నీళ్లు కనపడుతున్నాయి. కాల్వలు ఆధునీకరించుకున్నం. పచ్చని పంట పొలాలు కనపడుతున్నాయి. 40 వేల ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. మన నెత్తిమీదనే మల్లన్నసాగర్ ఉంది.. ఇంక ఎక్కడికి సాగునీరు రాలేదో ఆ ప్రాంతానికి సాగునీరు నేనే తీసుకొస్తా. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో మీకండ్ల ముందు ఉంది. పేదల సంక్షేమం, కరెంట్, సాగు నీరు, ఐటీ, సంక్షేమం తదితర అన్ని పనులు, చేసుకున్నం. మనం సంక్షేమంలో నెంబర్‌వన్‌లో ఉన్నం. మనకు మరెవరూ సాటిలేరు. ఈసారి కూడా మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించండి'

*- మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్*

## మన పాలనలో..

జీవనదిని ఎండబెట్టింది కాంగ్రెస్సే

# మంజీరా నిండా నీళ్లే..


లోపలి పేజీల్లో..




మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి పద్మ

- మన నెత్తిమీదనే మల్లన్నసాగర్ ఉంది..
- ఎక్కడికి సాగునీరు రాలేదో..అక్కడికి నేనే తీసుకొస్తా
- మొన్ననే మెదక్‌కు వచ్చిన.. మీరు అడిగినవన్నీ ఇచ్చా..
- మళ్లీ పద్మను గెలిపించండి..మీపనులన్నీ చేసే బాధ్యత నాది..
- పద్మకు.. కాంగ్రెస్ నుంచి నిలుచున్నోన్నికి ఏమైనా పోలిక ఉందా..?
- ఎవడో చెప్పిండు అని ఓటువేస్తే, ఆ ఓటే మనల్ని కాటేస్తుంది..
- ఎన్నికలు వచ్చాయంటే ఆగం ఆగం కావద్దు
- మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- మెదక్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
- గులాబీమయమైన మెదక్.. భారీగా వచ్చిన జనం

**మెదక్ జిల్లాకేంద్రంలోని సీఎస్ఐ చర్చి మైదానంలో** బుధవారం స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సభలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలనుద్దేశించి సీఎం కేసీఆర్ మాట్లాడారు. ఈ సభకు భారీగా ప్రజలు తరలివచ్చి గ్రాండ్ సక్సెస్ చేశారు. సభా ప్రాంగణం మొత్తం జై కేసీఆర్.. జైజై కేసీఆర్.. కారు జోరు.. ప్రతిపక్షాలు బేజారు అంటూ నినాదాలు మిన్నంటాయి. యువకుల కేరింతలు, మహిళల నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. *- సిద్దిపేట, నవంబర్ 15(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ మెదక్*



సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు మాటముచ్చట

జనసంద్రమైన మెదక్ సీఎస్ఐ చర్చి గ్రౌండ్

# నిండు మనసుతో సునీతమ్మను ఆశీర్వదించండి

## తండాల అభివృద్ధికి రెండు దఫాలుగా రూ.202 కోట్లు

- గిరిజనులను పట్టించుకోని కాంగ్రెస్
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కన్నీళ్లు.. బీఆర్ఎస్‌కు ఓటేస్తే పొలాల్లో నీళ్లు
- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- నర్సాపూర్‌లో సీఎం సభ ఏర్పాట్లు పరిశీలన
- సభకు భారీగా తరలిరావాలని ప్రజలకు పిలుపు


8




నర్సాపూర్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

## మీ ఆశీస్సులతో అభివృద్ధి చేశా..

- రైతుల కోసం ఏర్పడ్డది కేసీఆర్ సర్కారు
- సింగూరు నీటిని మెదక్‌కు అంకితం చేసిన సీఎం

- మెదక్ నుంచి ఒక్క ప్రభుత్వ ఆఫీసు తరలిపోలేదు..
- అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలు
- మీసేవ కోసం పనిచేస్తా.. ప్రజాసేవకు పునరంకితమవుతా...
- మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- మెదక్‌కు రింగ్‌రోడ్ మంజూరు చేయాలని సీఎంకు విజ్ఞప్తి


5